న్యూ ఇయర్ శాంతియుతంగా జరుపుకోవాలి


పల్లె కాశిరెడ్డి, ఏసీపీ

హస్తినాపురం: నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని వనస్థలిపురం డివిజన్ ఏసీపీ పల్లె కాశిరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసుల సూచనలు, సలహాలను పాటించాలన్నారు. వనస్థలిపురం, మీర్‌పేట, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్‌శాఖ తరఫున భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. డిసెంబర్ 31న వేడుకలు నిర్వహించుకునే వారు మద్యం తాగి రోడ్లపైకి రావొద్దని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వనస్థలిపురం డివిజన్ పట్టణ, గ్రామీణ ప్రాంతాలు మిళితమై ఉన్నాయని, మద్యం తాగి వాహనాలు నడుపుతూ రోడ్లపైకి వస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. డిసెంబర్ 31 రాత్రి 8 గంటల నుంచే వివిధ ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామని ప్రజలను ఇబ్బందులకు గురిచేసేలా ప్రవర్తిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

కాలనీ సమగ్రాభివృద్ధికి కృషి



సైదాబాద్: వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో కాలనీ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని సరస్వతీనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడు ఎస్.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం కాలనీ పార్కు సమీపంలోని జిమ్ బిల్డింగ్‌లో సమావేశమైన నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సి.చెన్నారెడ్డి, కోశాధికారిగా సీహెచ్.భాస్కర్‌రెడ్డి, సలహాదారులుగా రామారావు, శ్రీపతి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా జి.నర్సింహారెడ్డి, కె.సురేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా ఎం.మధుసూధన్‌రావు, రమణారెడ్డి, తదితరులు ఎన్నికయ్యారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, చెట్లకొమ్మల తొలగింపు కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ కే.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ న్యూ నాగోలు, సమతాపురికాలనీ, భవ్య హాస్పిటల్, మమతానగర్, వెంకటరమణ కాలనీ, ఆదర్శనగర్ కాలనీ, పెద్దఅంబర్‌పేట పారిశ్రామిక వాడ, పెద్దఅంబర్‌పేట పట్టణం, కొహెడ ఫీడర్, పసుమాముల, తారామతిపేట, కుంట్లూరు, గౌరెల్లి, లక్ష్మారెడ్డిపాలెం ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు. 11కేవీ శివగంగకాలనీ, హరిపురికాలనీ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు. 11కేవీ రాఘవేంద్రకాలనీ, కల్వంచ, శారదానగర్ ఫీడర్ల పరిధిలోని కాలనీలలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు. 11కేవీ లెక్చరర్స్ కాలనీ, మదర్ డెయిరీ ఫీడర్ల పరిధిలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు. 11కేవీ గ్రీన్‌హిల్స్, ఖిల్లామైసమ్మ ఫీడర్ల పరిధిలోని కాలనీలలో మధ్యాహ్నం 12.30 నుంచి 1.30 గంట వరకు. 11కేవీ హనుమాన్‌నగర్, దుర్గానగర్ ఫీడర్ల పరిధిలోని ప్రాంతాలలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

సెల్‌టవర్ తొలగించాలంటూ ఆందోళన



హస్తినాపురం: సెల్‌టవర్ రేడియేషన్‌తో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వెంటనే వాటిని తొలగించాలని హస్తినాపురం షిరిడీసాయినగర్ కాలనీవాసులు ఆందోళనకు దిగారు. కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు నర్సింహా ఆధ్వర్యంలో సోమవారం కాలనీవాసులు కాలనీలో ఏర్పాటు చేసిన సెల్‌టవర్ ప్రాంతంలో ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న నిర్వాహకులు రెండు మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో దినకర్‌రావు, రఘునందన్‌రావు, అనంతరెడ్డి, గోవింద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ అందజేత


చెక్కు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

నాగోలు: పేదలకు అండగా సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం దుప్పలపల్లి గ్రామానికి చెందిన మధు అనారోగ్య సమస్యలతో హాస్పిటల్ చేరాడు. ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఉప్పల శ్రీనివాస్ గుప్తాను కలువగా సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేయించారు.సీఎం రిలీఫ్ ఫండ్‌నుంచి మంజూరైన చెక్కును మధు కుమారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తోందన్నారు.

అన్నదానం

చంపాపేట: అన్ని దానాలలో కన్నా ఆకలిని తీర్చే అన్నదానమే మిన్న అని శ్రీమాతా అన్నపూర్ణేశ్వర అన్న ప్రసాద వితరణ ట్రస్ట్ చైర్మన్ భగవాన్‌జీ అన్నారు. సోమవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో చంపాపేట మూడు గుళ్ల ఆవరణలో 500 మందికి అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా భగవాన్‌జీ మాట్లాడుతూ...ప్రతీ అమావాస్య రోజు అన్న ప్రసాదాన్ని వితరణ చేయటం జరుగుతుందన్నారు. ఎల్‌బీనగర్ బీఆర్‌ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, ట్రస్ట్ సభ్యులు సుశీల్‌కుమార్, సంతోష్, ప్రవీణ్, ఘనసాల చింటు, రాజు, వెంకటేష్, రాజేష్, రమేష్, శ్రీను, మహేశ్వర్‌రెడ్డి, హరిలాల్ పాల్గొన్నారు.




రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డు

ఈ స్థలం ఎవరిదోచ్?

గతంలో బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

ఇటీవల బోర్డు తొలగించి ప్రహరీ నిర్మాణం

మలక్‌పేట: ప్రభుత్వ స్థలాల పరిరక్షించడంలో అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. సైదాబాద్ మండల పరిధి మూసారంబాగ్ డివిజన్ ఫ్రెండ్స్ కాలనీలో ఓ ఖాళీ స్థలంలో గతంలో మండలాధికారులు ప్రభుత్వ స్థలమని బోర్డు ఏర్పాటు చేశారు. బోర్డు పెట్టి సంవత్సరాలు గడిచింది. బోర్డు ఏర్పాటు చేస్తున్న సందర్భంలో ఏ ఒక్కరూ కూడా స్థలం తమదని అభ్యంతరం తెలపలేదు. కాలనీ సంక్షేమ సంఘ నాయకులు కూడా స్పందించలేదు. దీంతో ఆ స్థలం రెవెన్యూ అధికారుల ఆధీనంలో ఉందని అందరూ భావించారు. ఇటీవల కొందరు సదరు స్థలంలో ఉన్న బోర్డును తొలగించి రాత్రికి రాత్రే ముందు భాగంలో ప్రహరీ నిర్మించారు. ప్రహరీ నిర్మించి నెలలు గడిచినా రెవెన్యూ అధికారుల స్పందన లేకపోవడంతో స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. అంతేకాక ప్రహరీ నిర్మించిన వారు ఏకంగా గేటు ఏర్పాటు ఏసి దానికి తాళం సైతం వేసుకున్నారు. ఇంతకు స్థలం ప్రభుత్వానిదా.. ప్రైవేట్‌దా..? అని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. స్థల విషయమై సాక్షి తహసీల్దార్‌ను వివరణ కోరగా.. ఖాళీ స్థలం విషయం తన దృష్టికి రాలేదని, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.


స్థలం చుట్టూ ఏర్పాటు చేసిన ప్రహరీ


విశ్వేశ్వరయ్య ఇంజినీర్స్‌కాలనీలో మట్టి రోడ్డు


మట్టిరోడ్డుకు ఇరువైపులా చెత్తా చెదారం


భారీ భవనాలు ఉన్నా మట్టి రోడ్డే దిక్కు

ఇంకెన్నాళ్లు.. మట్టి రోడ్లు!

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికి మట్టి రోడ్లపైనే రాకపోకలు సాగిస్తుంటారు. డివిజన్‌లోనే పెద్ద కాలనీగా ఉన్న విశ్వేశ్వరయ్య ఇంజినీర్స్ కాలనీపై అధికారుల నిర్లక్ష్యం.. ప్రజాప్రతినిధులు అలసత్వంతో నేటికీ సీసీ రోడ్ల కార్యరూపం దాల్చలేదని స్థానికులు మండిపడుతున్నారు. అతి పెద్దకాలనీగా ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. జీహెచ్‌ఎంసీకి సక్రమంగా పన్నులు చెల్లిస్తున్నా కనీస వసతులు కల్పించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఉన్న మట్టిరోడ్లలో ఏర్పడిన గుంతలతో రాకపోకలు సాగించే క్రమంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాపోతున్నారు. వర్షాకాలంలో అడుగు పెట్టలేని దుస్థితి ఏర్పడుతోంది. ఈ ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని వీటికి తోడు కాలనీలో దొంగల బెడద ఎక్కువగా ఉంది. రోడ్లకు ఇరువైపులా చెత్తా చెదారం పేరుకుపోయి దుర్గంధంగా మారుతోంది. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం కనీస వసతుల కల్పనకు చొరవ చూపాలని కోరుతున్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

మీర్‌పేట: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని మీర్‌పేట ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపారు. ప్రజలంతా వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్ ఉంటుందని, మద్యం సేవించి రోడ్లపై వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్ధరాత్రి 1 గంట వరకు దుకాణాలు, రెస్టారెంట్లు తెరుచుకోవడానికి అనుమతి ఉన్నప్పటికీ, ఆ తర్వాత మూసివేయాలన్నారు. రోడ్లపై వాహనాలు నిలిపి కేక్ కటింగ్‌లు చేయడంతో ట్రాఫిక్ సమస్యతో పాటు రోడ్డు ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా వేడుకలు జరుపుకోవాలని సీఐ కోరారు. అనంతరం ముందస్తుగా స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు సీఐ తెలిపారు.

7 నుంచి అన్నదాన వితరణ

అఫ్జల్‌గంజ్: భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి (బాస్) ఆధ్వర్యంలో జనవరి 7 నుంచి 14వ తేదీ వరకు శబరిమలలోని నీలకల్ మార్గమధ్యంలో శబరికి వచ్చే భక్తులు, మాలధరించిన అయ్యప్ప స్వాములకు ప్రతిరోజు అల్పాహారం, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామని భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు క్యాతం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి రాకేష్, కోశాధికారి సీపీ అనిల్ నాయర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ ప్రధాన కార్యాలయంలో శబరిమలలో నిర్వహించే అన్నదాన, అల్పాహారం కార్యక్రమ బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యాతం రాధాకృష్ణ మాట్లాడుతూ..16 ఏళ్లుగా నీలకల్‌లో ప్రతిరోజూ వేలాది మంది అయ్యప్ప భక్తులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విజయవంతంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ సారి నీలకల్ మార్గమధ్యలో అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఎవరైనా దాతలు ఆర్థిక, వస్తు రూపేనా, సహాయ సహకారాలు అందించేవారు. www.helpneedy.in వెబ్ సైట్‌లో, తాము అందించే సహకారాన్ని అందించాలని రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాస్ ప్రతినిధులు విజయభాస్కర్, కాటేపల్లి రాజేశ్వరరావు, విజయేందర్ రెడ్డి, రోహిత్, జగదీష్, కళ్యాణ్, శ్రీహరి, కృష్ణ, అశోక్, ఎం.శ్రీనివాస్, వేణు, కాలె అమర్నాథ్ పాల్గొన్నారు.

బస్తీ సమస్యలు పరిష్కరించాలి

చాంద్రాయణగుట్ట: లలితాబాగ్ డివిజన్‌లోని మల్లికార్జుననగర్ బస్తీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరారు. ఈ మేరకు సోమవారం స్థానికులు పగిళ్ల నరేందర్‌రెడ్డి, మిద్దెల చంద్రశేఖర్‌రెడ్డి, దయానంద్ బాబు, మోహన్‌బాబు తదితరులు జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ వెంకన్నను ప్రజావాణిలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. బస్తీలో ఎన్నో ఏళ్ల క్రితం వేసిన రహదారులు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. గతంలో వేసిన డ్రైనేజీ పైప్‌లైన్లు పెరిగిన జనాభాకు సరిపోక తరచూ పొంగిపొర్లుతున్నాయన్నారు. ఈ క్రమంలోనే కలుషిత నీటి సరఫరా కూడా జరుగుతుందని వివరించారు.

పిల్లల మానసిక స్థితిని గమనిస్తూ ఉండాలి


మాట్లాడుతున్న విద్యావేత్త లెక్కల కృష్ణారెడ్డి

చంపాపేట: పిల్లల మానసిక స్థితి, ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ మంచిమార్గంలో నడిచేలా బోధనలు చేయాలని విద్యావేత్త, విశ్రాంత ఉపాధ్యాయుడు లెక్కల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ శ్రీసరస్వతీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పేరెంట్స్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు దండించటం, దూషించటం, తక్కువ చేసి మాట్లాడం వంటివి చేయరాదన్నారు. స్నేహపూరిత వాతావరణంలో చదువుపై ఆసక్తిని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లలితారెడ్డి, హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు గీతాంజలి, అవీనా, అనిత పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన


వివిధ నమూనాలతో విద్యార్థులు

వనస్థలిపురం: గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా వనస్థలిపురంలోని లయోల మోడల్ హైస్కూల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన అలరించింది. ఈ సందర్భంగా విద్యార్థులు పైథాగరస్, టైప్స్ ఆఫ్ యాంగిల్స్, ఏరియా ఆఫ్ సర్కిల్, సర్ఫేస్ ఏరియా, టైప్స్ ఆఫ్ గ్రాఫ్స్, 3–డీ షేప్స్, డేటా హాండ్లింగ్, కోఆర్డినేట్ జియో తదితర నమూనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ రంగినేని వెంకట్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మక శక్తిని ఇలాంటి ప్రదర్శనలు బహిర్గతం చేస్తాయన్నారు. ఈ సందర్భంగా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న 200 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

5 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత


పోలీసుల అదుపులో కుమార్

లింగోజిగూడ: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సూర్యానగర్ కాలనీ కమాన్ వద్ద జాతీయ రహదారిపై పోలీసులు సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. కాలనీలో నుంచి జాతీయ రహదారిపై వస్తున్న ఆటో (టీఎస్ 07 యూఏ 6212)ను తనిఖీ చేయగా సుమారు 5 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. హయత్‌నగర్ వినాయకనగర్‌లో ఉండే జాత్రోతు కుమార్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా వివిధ కాలనీల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసి వనస్థలిపురంలో నెహ్రు అనే వ్యక్తికి విక్రయిస్తానని తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. రేషన్ బియ్యం తరలిస్తున్న కుమార్‌తో పాటు కొనుగోలు చేస్తున్న నెహ్రుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అ ‘పూర్వ’ సమ్మేళనం

నాగోలు: కొత్తపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002–03లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి విద్యార్థులంతా ఒక దగ్గర కలిసి ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. నాటి విద్యార్థులు నేటి యువకులు ఎక్కడ ఉన్నా సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, పేదలకు చేయూత అందించాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రామకృష్ణ, రాంరెడ్డి, వసుమతి, సుజాత, అరుణ, హైమవతి, భారతి, నర్సింగ్‌రావు, పద్మనాభం, పూర్వ విద్యార్థులు స్వామి, ప్రవీణ్, శ్రీను, రాఘవేంద్ర, సతీష్‌గౌడ్, రాజేంద్రప్రసాద్, దీప, వరలక్ష్మి, కవితి, ధనలక్ష్మి, దుర్గా ప్రసన్న, శ్వేత పాల్గొన్నారు.



న్యూ ఇయర్.. ఉండాలి కేర్



పోలీసుల సూచనలు, నియమ నిబంధనలు పాటించాలి
ఎల్‌బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్

నాగోలు: పోలీసుల సూచనలు, నియమ నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని ఎల్‌బీనగర్ డీసీపీ సీహెచ్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో సోమవారం ఆయన సాక్షితో మాట్లాడారు. ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఎల్‌బీనగర్ జోన్ పరిధిలో పటిష్ట పోలీస్ బందోబస్తుతో పెట్రోలింగ్, డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరుపున భద్రతా ఏర్పాట్లు చేశామని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు.

పాటించాల్సిన నిబంధనలు..

- నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలైనా ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలి.
- రాత్రి 12.30 గంటల వరకు కార్యక్రమాలు పూర్తి కావాలి. తర్వాత కొనసాగిస్తే చర్యలు తీసుకుంటాం.
- పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు.
- టపాసులు, డీజేలు నిషేధం.
- మద్యంమత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దు.
- రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు.
- మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటాం.
- ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు.
- ఇళ్లు, ప్రైవేట్ ఆస్తులు, వీధి దీపాలపై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం నేరం.
- ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ ను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.
- నిషేధిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించినా.. కొన్నా నేరమే.
- మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసేయాలి. మైనర్లకు మద్యం ఇవ్వరాదు.
- బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం తాగితే కేసులు నమోదు చేస్తాం.

అత్యవసర సమయాల్లో డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలని డీసీపీ సూచించారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్, వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమాటా రూ.09, వంకాయ రూ.23, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.35, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.13, క్యాబేజీ రూ.15, క్యారెట్ రూ.35, దొండ రూ.50, ఆలుగడ్డ రూ.25, ఉల్లిగడ్డ రూ.39, గోకరకాయ రూ.28, దోసకాయ రూ.21, సొరకాయ రూ11, పొట్లకాయ రూ.13, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.40, చామగడ్డ రూ.35, మునగ రూ.85, చిలుకడ దుంప రూ.60, బీట్‌రూట్ రూ.35, కీర రూ.13, బీన్స్ రూ.40, క్యాప్సికమ్ రూ.47. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

డైరీ, కేలండర్ ఆవిష్కరణ


డైరీ ఆవిష్కరిస్తున్న ప్రసాద్‌కుమార్, నైనా జైస్వాల్

మలక్‌పేట: ఖాతాదారుల నమ్మకాన్ని చూరగొనప్పుడే బ్యాంకులు అభివృద్ధి దిశలో పయనిస్తాయని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. అక్బర్‌బాగ్‌లో ఆదివారం రాత్రి మలక్‌పేట తిరుమల కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన డైరీ, కేలండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ నంగునూరి చంద్రశేఖర్, ఎంఎస్‌ఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ స్వామి, టేబుల్ టెన్నిస్ ప్లేయర్ నైనా జైస్వాల్, జీఎం శోభనాద్రి, శర్మ, ఇన్‌చార్జి రవిశంకర్, బ్యాంక్ డైరెక్టర్లు, ఖాతాదారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో అక్రమ కట్టడంపై ఫిర్యాదు

చాదర్‌ఘాట్: మలక్‌పేట సర్కిల్–6 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అజంపురాలోని అక్రమ కట్టడంపై ఫిర్యాదు వచ్చిందని డీసీ జయంత్ తెలిపారు. సదరు ఫిర్యాదును టౌన్‌ప్లానింగ్ విభాగానికి రిఫర్ చేస్తామన్నారు.

నియామకం


నియామక పత్రం అందజేస్తున్న మహేష్ యాదవ్

నాగోలు: బీసీ విద్యార్థి సంఘం ఎల్‌బీనగర్ నియోజకవర్గం జనరల్ సెక్రటరీగా చింతల సందీప్ కుమార్ నియమితులయ్యారు. సోమవారం కొత్తపేటలో నిర్వహించిన బీసీ విద్యార్థి సంఘం సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్, చింతల సందీప్‌కుమార్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన గొడుగు మహేష్ యాదవ్, చింతకింది స్వామి కుమార్‌గౌడ్, పాలకూరి కిరణ్ గౌడ్, కొప్పుల చందు, బండిగారి భరత్,అనంత సాయి పవన్‌కు సందీప్‌కుమార్ కృతజ్ఞతలు అన్నారు.

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శిగా వేణుగోపాల చారి



చైతన్యపురి: ఎల్‌బీనగర్ నియోజకవర్గం విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శిగా చైతన్యపురికి చెందిన వేణుగోపాలచారిని నియమిస్తూ రంగారెడ్డి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు పులిగిల్ల శ్రీనివాసచారి ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతి కోసం తన వంతు సేవలు అందిస్తున్న ఆయనను ప్రధాన కార్యదర్శిగా నియమించారు.ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్ సంఘాలను కలుపుకుపోతూ విశ్వ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వేణుగోపాలచారి అన్నారు.

మరమ్మతు పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: కాలనీవాసులు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా రోడ్ల మరమ్మతు పనులు చేపడుతున్నామని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి అన్నారు.డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరకాలనీ, ఏపీఆర్ క్రిస్టల్ విల్లాస్ వద్ద చేపట్టిన రోడ్ల మరమ్మతు పనులను సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి అవసరమున్న ప్రాంతాల్లో నూతన రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. యాదగిరిరావు, సత్యనారాయణ, రామ్మోహన్, అంజిరెడ్డి, వీరస్వామి, శరత్ కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.